www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 25 జనవరి 2025 5 తూర్పుగోదావరి

నూతన ఆర్‌టిసి బస్సు ప్రారంభం

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం ఆర్‌టిసి బస్ డిపోలో గోకవరం టు కాకినాడ సర్వీసుకు సంబంధించి నూతన బస్సును డిపో మేనేజర్ వై.రామన్న ఆధ్వర్యంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణచౌదరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సులో కూటమి నాయకులు, ముఖ్య అతిథులతో పాటు ప్రయాణించి తంటి కొండ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల

చిట్టి తల్లులకు చిక్కుముళ్లు

- అడ్డుకట్టపడని బాల్య వివాహాలు
- గడిచిన ఐదేళ్లలో 339 కేసుల నమోదు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

మరో 24 గంటల్లో 78వ గణతంత్ర దినోత్సవం నిర్వహించుకోబోతున్నాము. నాటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన కందుకూరి వీరేశలింగం నడయాడిన ప్రాంతం ఇది. దేశంలో అక్షరాస్యత పెరుగుతున్నా, సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్నా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా బాల్య వివాహాలకు మాత్రం అడ్డుకట్ట పడటంలేదు. జిల్లాలో ప్రతి వారం ఎక్కడో ఏదోమూల బాల్య వివాహ ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే బాలల సంరక్షణాధికారుల దృష్టికి వచ్చిన వాటిని అడ్డుకుంటున్నారు, కాని తెలియకుండా వందల సంఖ్యలో బాల్యవివాహాలు జరిగిపోతున్నాయి. పసి ప్రాయంలోనే బాలికల జీవితాలు తలకిందులవుతున్నాయి. గ్రామ స్థాయిలో మొదలై మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిల్లో కొ వి ం టి లం కొనసాగుతున్నా వాటికి పూర్తిస్థాయిలో అడ్డు కట్ట వేయలేకపోతున్నారు.

సంవత్సరం	రిపోర్టు అయినవి	ఆపిన వివాహాలు
2020	88	88
2021	75	75
2022	66	66
2023	63	63
2024	53	53

చట్ట ప్రకారం జైలు శిక్ష తప్పదు

బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం తల్లిదండ్రులతో పాటు పెళ్లికి హాజరైన వారుసైతం శిక్షార్హులే. రెండేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష వరకూ జరిమానా ఉంటుంది. పాఠశాలల్లోనూ, గ్రామ స్థాయిలోనూ నిరంతరం అవగాహనా కార్యక్రమాలు జరుగుతున్నాయి. జిల్లా పరిధిలో ఎక్కడైనా బాల్య వివాహం జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబరుకు లేదా, అంగన్‌వాడీ కేంద్రాలలో తెలియజేయాలి.

- కె.విజయకుమారి,
ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, తూర్పు గోదావరి జిల్లా

ఐదేళ్లలో 339 కేసులు

జిల్లా పరిధిలో ఏడు ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. బాల్య వివాహాలు అడ్డుకోవడానికి వివిధ స్థాయిల్లో కలెక్టర్, ఆర్‌డిఒ, తహశీల్దార్, సిడిపిఒలు, క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు మహిళా సంరక్షణ సిబ్బంది ఉంటారు. గత ఏడాది 47 బాల్య వివాహాలను ఐసిడిఎస్ అధికారులు అడ్డుకున్నారు. మరో ఏడు బాల్య వివాహాలు జరిగినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. అయిదేళ్ల కాలంలో 339 వివాహాలను అడ్డుకున్నారు. అంటే అయిదారు రోజులకు జిల్లాలో ఎక్కడో ఒక చోట బ్యాల వివాహం జరుగుతోంది. ఇది అధికారుల దృష్టికి వచ్చినవి మాత్రమే. గుట్టుగా జరిగినవి ఇంకెన్నో.

ఆర్థిక సమస్యలు, అవగాహన లేమి

ఆర్థిక సమస్యలతోనే, తల్లిదండ్రులకు లేదా ఇంట్లో పెద్దలకు అనారోగ్య సమస్యల కారణంగానో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో మంచి సంబంధం వచ్చిందనే సాకుతో పెళ్లి చేస్తున్నారు. వివాహమైన తర్వాత చాలా మంది అమ్మాయిలు ఇంటికే పరిమితమై చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు. చిన్నతనంలోనే కాన్పులు రావటంతో అనారోగ్యాలకు గురౌతున్నారు. ఆపై కుటుంబ బాధ్యతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 40 ఏళ్లకే దీర్ఘకాలిక వ్యాధుల భారిన పడుతున్నారు.

అవగాహనా కార్యక్రమాలతో సరి

జిల్లాలో బాల్య వివాహాలు నియంత్రణ అంతంత మాత్రంగానే ఉంది. ముఖ్యంగా ఈ పెళ్లిళ్లకు అడ్డుకట్ట పడేందుకు పురోహితులు, చర్చి ఫాదర్లు, మసీదుల్లో ఖాజీలకు అధికారులు అవగాహన కల్పించడంతో పాటు గ్రామీణ నిరుపేదలు, నిరక్షరాస్యులు ఒడే ప్రాంతాల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. ఈ మేరకు సరైన కార్యచరణ అమలు కావట్లేదు. బాలికల దినోత్సవం, ఇతర సందర్భాల్లో మాత్రమే అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు.

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పనులను సత్వరమే పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ ప్రశాంతి ఆదేశం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి ఆమె ఇండోర్ స్టేడియం, హుకుంపేటలో ఎస్‌టిపి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా హుకుంపేటలో నిర్మాణంలో ఉన్న 50.60 ఎంఎల్‌డిఎస్‌టిపి. పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.3 కోట్లతో వెంకటరామయ్య నగర్‌లో ప్రస్తుతమున్న షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు ఆవరణలో గ్రౌండు, రెండు అంతస్తులుగా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్సు నిర్మాణం చేపట్టారన్నారు. ఇందులో చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, జిమ్ ఎక్విప్ మెంట్ తదితర ఆటలు ఆడుకోవటానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే 82 శాతం పనులు పూర్తి అయ్యాయని, త్వరలోనే మిగిలిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ తెలిపారు. హుకుంపేటలో ప్రస్తుతం ఉన్న 30 ఎంఎల్‌డి సీవేజి ట్రీట్ మెంట్ ప్లాంట్ పని తీరును, లేబరీటరీలో ట్రీట్ చేస్తున్న నీటిని పరిశీలించారు. పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకుని అమత్ పథకం, జాతీయ నదీ పరివాహక పరిరక్షణ పథకంలో భాగంగా అదనంగా 60 ఎంఎల్‌డిఎస్‌టిపిని రూ.88.43 కోట్లతో నిర్మిస్తున్నామని, ఇప్పటికే 50శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఆమె వెంట ఆర్‌ఎంసి అధికారులు ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు కీలకం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు కీలకమైందని ఆర్‌డిఒ కృష్ణనాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలను అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. ఓటు హక్కు, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు మాట్లాడుతూ జిల్లాలోని 19 మండలాల నుంచి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని గెలుచుకున్న విద్యార్థులకు స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 19 మండలాల నుంచి 100 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. విజేతలకు శనివారం నిర్వహించే కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్, ఎస్‌కెవిటి హెచ్‌ఎం ఎంవిఎం.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జడ్‌పి పాఠశాలను సందర్శించిన 'ఆర్ట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ఆర్ట్స్ కళాశాల వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, బయోటెక్నాలజీ, సూక్ష్మ జీవశాస్త్రం విభాగాలకు చెందిన విద్యార్థులు నరేంద్రపురంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. హంస ఐటి సొల్యూషన్స్, గవర్నమెంట్ కాలేజ్ ల్యాబ్ ఆన్ వీల్స్ (హైగ్లో-ఔట్ రీచ్ కార్యక్రమం)లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించేందుకు పలు ప్రయోగాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. జన్యుమార్పిడి మొక్కలు, సూక్ష్మజీవులు, కణాల నిర్మాణం, మొక్కల అనాటమీ, మానవ శరీరంలోని అవయవాలు, సముద్ర జంతువులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగేశ్వరరావు, డాక్టర్ బి.నాగేశ్వరి, డాక్టర్ డి.శైలజ, డాక్టర్ టి.సుజాత ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

పాఠశాల వద్ద కళాశాల విద్యార్థులు

పలుచోట్ల పశువైద్య శిబిరాలు

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని తంటికొండలో పశు వైద్యాధికారి డాక్టర్ అనిత ఆధ్వర్యంలో శుక్రవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 31 వరకు గోకవరం మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. నట్టల నివారణ మందులు పంపిణీ, అలాగే వ్యాధి నిరోధక టీకాలు, పశువులలో గర్భకోశ వ్యాధులు, చూడి పరీక్షలు, లేగ దూడలలో ఏలిక పాములు నివారణ మందులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ, బద్దిరెడ్డి అప్పన్న దొర, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి, పిఎంసి చైర్మన్ వెంకటపతి, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం : ప్రభుత్వం అందించే పథకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ కార్యనిర్వహణాధికారి డిఎల్‌డిఎ పెంటపాడు డాక్టర్ జి.యేసురత్నం అన్నారు. శుక్రవారం చెరుకుమిల్లిలో జరిగిన పశు ఆరోగ్య శిబిరం, సంతానోత్పత్తి శిబిరం, దూడల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుమిల్లి సర్పంచ్ ముళ్లపూడి వరలక్ష్మి, నాయకులు ముళ్లపూడి వివేక్, ఎంపిటిసి సభ్యుడు బి.రమేష్, మండల పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎం.ధరిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ది బెస్ట్ నర్సరీగా 'శివాంజనేయ'

ప్రజాశక్తి - కడియం

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మైసూర్ హార్టికల్చర్ సొసైటీ ఆఫ్ కర్ణాటక ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 217వ జాతీయ పలపుష్ప ప్రదర్శనలో కడియం మండలం కడియపులంకకు చెందిన శ్రీ శివాంజనేయ నర్సరీకి ది బెస్ట్ నర్సరీ అవార్డు దక్కింది. యాజమాన్యం తమదైన శైలిలో కనువిందు చేసే స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్టాల్స్‌ను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ డాక్టర్ ఎం.జగదీష్, డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ డి.ఎస్ రమేష్ సంయుక్తంగా కలిసి బెస్ట్ నర్సరీగా శ్రీ శివాంజనేయ నర్సరీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నర్సరీ అధినేత మల్లు పోలరాజును శుక్రవారం పూలమాలలు, దుస్సాలువాతో ఘనంగా సత్కరించి, మెమొంటోను అందజేశారు. మైసూర్ హార్టికల్చర్ సొసైటీ ఆఫ్ కర్ణాటక ఆధ్యర్యంలో బెంగళూరు లాల్ బాగ్ బొటానికల్ గార్డెన్‌లో హార్టికల్చర్ బోర్డు ఆఫ్ కర్ణాటక నిర్వహించిన జాతీయ ఫల పుష్ప ప్రదర్శన సందర్భంగా కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పొలరాజును ఆదికవి వాల్మీకి మహర్షి అవార్డు వరించింది. వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలందించిన వారికి అందించే ఈ అవార్డును నర్సరీ రంగానికి చేసిన సేవలకు, అలాగే గత కొన్ని సంవత్సరాలుగా వివిధ విదేశీ మొక్కలను నామ మాత్రపు ధరలకు లాల్ బాగ్ బొటానికల్ గార్డెన్‌కు అందజేసి, పర్యావరణ పరిరక్షణకు సహకరించి, సేవలందించినందుకు పోలరాజును ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాది కారులు పోలరాజును శుక్రవారం సత్కరించి అవార్డు ను అందజేశారు.



కర్ణాటకలో నర్సరీ అధినేత పోలరాజును సత్కరిస్తున్న అక్కడ అధికారులు

ఆదికవి వాల్మీకి మహర్షి అవార్డును అందుకున్న పోలరాజు

విద్యుత్ కోతల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం, కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎపిఇపిడిసిఎల్, నిడదవోలు, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. శుక్రవారం ఉండ్రాజవరం సబ్‌స్టేషన్‌లో నూతనంగా రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న 8ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ వినియోగం మోతాదుకు మించి పెరిగినందున, అధిక విద్యుత్ అందించే పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉండ్రాజవరం సబ్ స్టేషన్ పరిధిలోని ఉండ్రాజవరం, తాడిపర్రు, వెలగదుర్రు, సత్యవాడ, చిలకపాడు గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతుందని చెప్పారు. పాలంగి సబ్ స్టేషన్ పరిధిలో, రానున్న కాలంలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేలివెన్ను, మోర్త సబ్ స్టేషన్‌ల పరిధిలో ప్రస్తుతం విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం లేదని తెలిపారు. ఆయన వెంట ఎంఆర్‌టి డిఇ రాజశేఖర్, ఎడిఇ పియుబి.శ్రీధర్, ట్రాన్స్‌ఫార్మర్స్ ఎడిఇ సురేష్‌రెడ్డి, ఉండ్రాజవరం ఆపరేషన్స్ ఎఇ ఎం.రమేష్‌బాబు, లైన్ ఇన్‌స్పెక్టర్లు కనకరాజు, మాణిక్యాలరావు, మండల లైన్‌మేన్‌లు, సిబ్బంది ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

సల్ఫైడ్ వాడకాన్ని ఆపాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని తాడిపర్రు గ్రామంలో బోర్ల కింద సాగు చేస్తున్న వరి పంటలో సల్ఫైడ్ వల్ల కుదుళ్ళు కుళ్లిపోతున్నాయని వెంటనే సల్ఫైడ్ వాడకాన్ని ఆపాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, శాస్త్రవేత్త పి.నరసింహారావు రైతులకు సూచించారు. 20 :20, 0 :13 కాంప్లెక్స్ ఎరువు వాడకం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీని నివారణకు ఎకరాకు 45 కేజీల యూరియా వేయాలన్నారు. నీటిని తీసి ఆరబెట్టాలన్నారు. వరికి సంబంధించి సల్ఫైడ్ వాడకం ఆపాలని ఎరువుల డీలర్లు, పిఎసిఎస్‌లకు ఆదేశాలిచ్చామన్నారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి ఎం.విశ్వాసరావు, కె.గంగాధర్, రైతులు ఉన్నారు.

నేషనల్ క్రికెట్ పోటీలకు చాగల్లు విద్యార్థిని

చాగల్లు : చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.గీత అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైందని కోచ్ టి.మునీశ్వరరావు తెలిపారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో మచిలీపట్నంలో జరిగిన అండర్-19 రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ క్రికెట్ బాలికల పోటీల్లో గీత పాల్గొంది. విశేషప్రతిభ చూపడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని ఆయన తెలిపారు. ఈనెల 29 నుంచి నాలుగు రోజులు పాటు రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో జాతీయస్థాయి క్రికెట్ పోటీలు జరుగుతాయని పీడీలు విజయలక్ష్మి, టి.ప్రేమ తెలిపారు. జాతి స్థాయి పోటీలకు ఎంపికైన గీతకు ఊనగట్లకు చెందిన మహిత కంపెనీ అధినేత సురేష్ రూ.5వేల ఆర్థిక సాయం చేశారని పీడి తెలిపారు. గీతను హెచ్‌ఎం మోహన్‌కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్‌ఎంసి చైర్మన్ గోపాలకృష్ణ అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రికి ఎసి బహూకరణ

గోకవరం : గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు తనయులు రాయవరపు శ్రీసాయిగౌతమ్ ఎసిని బహూకరించారు. శుక్రవారం జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వనజాకుమారికి ఎసిని అందించారు. ఈ సందర్భంగా గౌతమ్‌ను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దాతల ఔదార్యం వెలకట్టలేనిది

తాళ్లపూడి: విద్యార్థుల అవసరాలు తెలుసుకునే వాటిని తీర్చడానికి ముందుకొస్తున్న దాతల ఔదార్యం వెలకట్టలేనిదని ఎంఇఒ బాలమణి అన్నారు. వేగేశ్వరపురం కెఎస్‌ఆర్‌జిహెచ్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు దాత కందుల సత్యం శుక్రవారం అల్పాహారం అందజేశారు. పెద్దేవంలో శ్రీజిఎస్.రావు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ ఉపసర్పంచ్, వైసిపి నాయకులు తోట రామకృష్ణ అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేంద్ర, ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సత్యవాడలో రీసర్వే పనులు ప్రారంభం

ఉండ్రాజవరం : ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా మండలంలోని రీ సర్వే పైలట్ గ్రామం సత్యవాడలో శుక్రవారం నుంచి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు ప్రారంభించినట్లు సర్వే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమక్షంలో వారి భూమి హద్దులు చూపించిన ప్రకారం రోవర్ సహాయంతో, రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే బందం ప్రైవేటు భూములను సర్వే చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు సహకరించాలని కోరారు.

కార్టూ'నిజం'

బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

జాతీయ బాలికల దినోత్సవాన్ని శుక్రవారం జిల్లాలో పలుచోట్ల నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థినులకు పలు అంశాలపై వైద్యులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

తాళ్లపూడి : ఆడపిల్లలకు కూడా మగ పిల్లలతో సమానంగా అన్ని విషయాల్లోనూ సమాన అవకాశాలు కల్పించాలని, ఈ బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నదేవరపేట అల్లూరి స్వర్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అర్జునరావు సూచించారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అలీ హాజరై మాట్లాడారు. యుక్త వయసులో వచ్చే శారీరక, మానసిక మార్పుల గురించి వివరించారు. ఈ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించరు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అమరావతి, పద్మ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపూడిలో...

ఉండ్రాజవరం : జాతీయ బాలిక దివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం ఉండ్రాజవరం పిహెచ్‌సి పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. కౌమార దశలో వచ్చే శారీరక మార్పులు గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.ఉషాదేవి అవగాహన కల్పించారు. బాలికలు బాగా చదువుకోవడం వల్ల కుటుంబ అబివృద్ధితో పాటూ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చాగల్లు : మార్కొండపాడు హైస్కూల్లో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. కిశోర వికాసంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శిరీష, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ వి.లక్ష్మి, హెచ్‌ఎం మాట్లాడారు. కిశోర బాలికల ఆరోగ్యం, బాల్యవివాహాలు-అనర్థాలు, బాలల హక్కులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడియం : కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హెచఎం, స్టాఫ్ కార్యదర్శి గొల్ల పల్లి సత్యనారాయణ మాట్లాడారు. ఆడపిల్లలు భయాన్ని విడిచిపెట్టి అన్ని రంగాల్లోనూ పోటీపడాలన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని వంగ హారిక ఉపన్యాసం అందర్నీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐసిడిఎస్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పెరవలి : పెరవలి, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఖండవల్లి, కాకరపర్రు జడ్‌పిహెచ్ పాఠశాలల్లో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ ఎహెచ్.విజయ్ కుమార్, డాక్టర్ ఎఎస్.కృష్ణవేణి, డాక్టర్ కె.హేమరాజ్, డాక్టర్ పి.తేజశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలు శారీరకంగా, మానసికంగా దఢంగా ఉండాలన్నారు. వ్యక్తిగత ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నైతిక విలువలు కలిగి ఉండాలన్నారు. ఆహారపు అలవాట్లు, రక్తహీనత, వ్యక్తిగత శుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.మాధురి, బి.రాణిరత్నకళ, ఎం.సరస్వతి, హెచ్‌ఎం చంద్రమూర్తి, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

గోకవరం : మండలంలోని కోరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఎసిడిపిఒ పి.వరలక్ష్మి ఆధ్వర్యంలో గోకవరం సెక్టార్, కొత్తపల్లి సెక్టార్, తంటికొండ సెక్టార్‌లలో జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఎసిడిపిఒ మాట్లాడుతూ బాలికల హక్కులు, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా, సెల్ ఫోన్ వల్ల వచ్చే అనర్థాలు, బాలల నైపుణ్యతలపై వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్లు పి.ఇందిరారాణి, రంజిని, చంద్రమ్మ పాల్గొన్నారు.

గోపాలపురం : గోపాలపురం హైస్కూల్‌లో సిడిపిఒ కె.నాగలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. సిడిపిఒ మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ ముందుండాలన్నారు. ఉన్నత విద్య అవకాశాలను అందుపుచ్చుకొని అన్ని రంగాల్లో పురోగతి సాధించాలన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితులు సంభవిస్తే వెంటనే 1098 లేదా 100కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఒ యువి.పద్మావతి, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యులు

నేరాలు ఘోరాలు

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి -కరప

కరప మండలం పెదకొత్తూరు గ్రామానికి చెందిన బళ్ల సూర్యనారాయణ కనిపించడం లేదని కరప పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 20న పొలంలో ఆకు మడిలో నారు తీయడానికి సూర్యనారాయణ బైకుపై ఇంటి దగ్గర నుంచి వెళ్లాడు. ఇంటికి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. శుక్రవారం మడికి శివ శంకర్ కరప పోలీస్ స్టేషన్లో తన బావ కనిపించడం లేదని చేసిన ఫిర్యాదు మేరకు కరప ఎస్ఐ టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మద్యం తాగి వాహనం నడుపుతున్న ఒకరికి ముమ్మిడివరం కోర్టు ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు. అంబాజీపేటకు చెందిన ముద్రగడ అప్పన్న కుమార్ మద్యం తాగి వాహనం నడుపుతూ ముమ్మిడివరం పోలీసులకు పట్టుపడ్డాడు. అతని పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా శుక్రవారం ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అతనికి ఐదు రోజులు సాదారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

రీ సర్వే హెల్ప్ లైన్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -కరప

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలోని సమస్యలు సందేశాలు ఉంటే హెల్ప్ లైన్ సద్వినియోగం చేసుకోవాలని కరప తహాశీల్దార్ ఎన్.సత్యనారాయణ తెలిపారు. భూ యజమానులకు రీ సర్వేలో వచ్చిన సందేహాలు నివృత్తి చేసుకోవడానికి రాష్ట్రస్థాయిలో రీసర్వే హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో 8143679222 ఫోన్ చేసి తమ సందేశాన్ని నివత్తి చేసుకోవచ్చని తెలిపారు.

పోస్టల్ పథకం గురించి వివరిస్తున్న సభ్యులు

సుకన్య సమృద్ధి పథకంతో భద్రత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సుకన్య సమృద్ధి ఖాతాలను పోస్ట్ ఆఫీస్‌లో తెరవడం వల్ల బాలికలకు ఆర్థిక భద్రత చేకూరుతుందని పోస్టల్ శాఖ విశ్రాంత ఉద్యోగి తురగా సూర్యారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బాలికల భవిష్యత్తును ఆర్థికంగా సురక్షితం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. బాలిక పుట్టిన తేదీ నుంచి 10 ఏళ్ల లోపు ఈ ఖాతాను ప్రారంభించవచ్చన్నారు. ఈ ఖాతా బాలిక వివాహం లేదా 21 ఏళ్ల వరకూ నిర్వహించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, రాజా పాల్గొన్నారు.

కంటిపై ఒత్తిడి తగదు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

నేటి ఆధునిక యుగంలో కంప్యూటర్లు, సెల్‌ఫోన్లను అధికంగా వినియోగించడంతో కంటి సమస్యలు అధికమవుతున్నాయని పిఎంపి వైద్యులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. కళ్ళకు తగినంత విశ్రాంతి లేకపోయినా, అలర్జీలు, గాయాలు, ఇన్‌ఫెక్షన్లు, 60 ఏళ్లు పైబడిన వారికి కంటికి దగ్గరగా ఉన్న వాటిని చూడటంలో ఇబ్బంది సహజమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న వెలమ యూత్ నాయకులు

పాపారాయుడుకు ఘన నివాళి

ప్రజాశక్తి - సామర్లకోట

తాండ్ర పాపారాయుడు వర్ధంతి సందర్భంగా బ్రహ్మానాయుడు వెలమ యూత్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆధపరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాండ్రపాపారాయుడుకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు, వికలాంగులకు ఆధపరెడ్డి నాగమణి దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. బొబ్బిలి యుద్ధంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం ఉపాధ్యక్షులు ధర్మవరపు కృష్ణ, రావాడ మధుసూదన్ రావు, మాజీ కౌన్సిలర్ నక్కా జానకి రామయ్య, గేదెల రమణ, ధర్మవరపు సీతారామయ్య, ధర్మవరపు చంద్రావు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మహారాణి కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో భాగంగా పోలింగ్ బూత్‌కు సంబంధించి డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పాలిటిక్స్ అధ్యాపకులు గాయత్రీశ్వరి, ఏసుబాబు, లక్ష్మి, అచ్చిరెడ్డి పాల్గొన్నారు. డ్రాయింగ్, వక్తృత్వ పోటీలో సెకండ్ బిఎస్‌సి కంప్యూటర్ విద్యార్థిని సత్యవతి ప్రథమ బహుమతి సాధించగా మిగిలిన బహుమతులు స్వర్ణ తేజశ్రీ, అఖిల్, ఈశ్వర్ కళ్యాణ్, భవానీలు గెలుపొందారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

యానాం వార్తలు

సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ కమాండెంట్ మురుగవేలు

డిప్యూటీ కమాండెంట్ మురుగ వేలు పర్యటన

ప్రజాశక్తి - యానాం

ఇండియా రిజర్వ్ బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ పుదుచ్చేరి మురుగ వేలు యానాంలో శుక్రవారం పర్యటించారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమావేశపు హల్లో పోలీస్ వెల్ఫేర్ తదితర అంశాలపై ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు మురుగానందం, ఇళంగో, నూకరాజు పోలీస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సాగునీటి సమస్యలపై వినతి

ప్రజాశక్తి - యానాం

యానాం భీమనగర్, కనకాలపేటలో నివాసం ఉంటున్న ఎస్‌సిలు ప్రభుతం కేటాయించిన ఆయా సొసైటీ భూములకు సాగునీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను కోరారు. ఈ సమస్యపై స్పందించిన ఎంఎల్ఎ అధికారులతో మాట్లాడి ఆయా భూములకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కనకాల పేట, భీమనగర్ దళిత రైతులు దాసరి మంగా, కానేటి ధర్మారావు(బుజ్జి), గొల్లపల్లి లోవరాజు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ కవాతు రిహార్సల్స్

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు మురుగానందం, నూకరాజు ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. పుదుచ్చేరి పోలీస్, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, హోమ్ గార్డ్స్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కవాతు నిర్వహించారు. కవాతు రిహార్సల్స్, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలను యానాం ఎస్‌పి పర్యవేక్షించారు.

గోల్ కీపర్ కిట్‌ను అందిస్తున్న జ్యోతుల శ్రీనివాస్

క్రీడాకారులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

పలువురు క్రీడాకారులకు జనసేన నేత, సురక్ష హాస్పిటల్ అధినేత జ్యోతుల శ్రీనివాస్ రూ.20 వేల విలువచేసే హాకీ గోల్ కీపర్ కిట్‌ను శుక్రవారం అందించారు. ఇటీవల అండర్ 19 హాకీ ఆటకు ఉప్పాడ గ్రామానికి చెందిన చొక్కా డేవిడ్, మెరుగు యోబెల్ ఎపి తరపున జాతీయస్థాయికి ఎంపికవడంతో ఈ నెల 27న జార్ఖండ్‌లో జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా వారికి హాకీ సామాగ్రిని అందించినట్టు జ్యోతుల శ్రీనివాస్ తెలిపారు. ఆటల్లో రాణిస్తున్న వారికి ప్రోత్సాహం అందిస్తే దేశం తరపున కూడా ఆడి పతకాలు తీసుకు వస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఇఒ తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మ అమ్మవారికి పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారికి బంగారు వెండి పుష్పాలతో పూజలు చేశారు. ఆలయ ఆసాదులు, వేద పండితులు వేద పారాయణంతో అష్టోత్తర నామాలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు ఉచిత వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

పెద్దాపురం మండలం చదలాడలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు తుమ్మల రామస్వామి, సంయుక్త సంచాలకులు సూర్య ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ వైద్య శిబిరంలో పశువైద్యాధికారులు మస్తాన్‌బి, కె.కోటేశ్వరరావు, సిబ్బంది పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 35 పశువులు, 45 మేకలకు డి.వార్మింగ్ చేశారు. అనంతరం పశువుల రైతులకు సంయుక్త సంచాలకులు సూర్య ప్రకాష్, సహాయ సంచాలకులు రామస్వామి మందులు పంపిణీ చేశారు.

తాళ్లరేవు మండల పరిధిలోని సుంకరపాలెంలో శుక్రవారం పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇంజరం పశువైద్యాశాఖ అధికారి రమణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమణమూర్తి మాట్లాడారు. పశువుల ఆరోగ్యం, వ్యాధులను

పెద్దాపురం పశు ఆరోగ్య శిబిరంలో నాయకులు, వైద్యులు

నియంత్రించడానికి ప్రభుత్వం పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గుత్తుల శ్రీను, నాయకులు మోపురి రెడ్డి నాయుడు, చిక్కం హనుమంతరావు, తాతపూడి నాగేశ్వరరావు, ఎ.అప్పారావు పాల్గొన్నారు.

చెత్తను తొలగించండి మహాప్రభో..!

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

దుర్గంధాన్ని భరించలేకపోతున్నాం... చెత్తను తొలగించండి మహాప్రభో.. అంటూ మండలంలోని తాడిపర్రు వాసులు కోరుతున్నారు. గ్రామంలో ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త కుళ్లిపోయి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతుందని స్థానికలు ఎ.కొండలరావు, దుకాణదారులు చెబుతున్నారు. చెత్తకు ఇక్కడే డంప్ చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు చెబుతున్నారు. చెత్త కుళ్లిపోవడంతో వచ్చే దుర్వాసన వల్ల ముక్కుపుటాలు అదిరిపోతున్నాయన్నారు. చెత్తను తగులబెట్టిన సమయంలో వచ్చే పొగతో నానా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ సమస్యను సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి పిల్లి ముసలయ్య దృష్టికి పలుమార్లు తీసుకెళ్లామని తెలిపారు. ఉండ్రాజవరం, తాడిపర్రు ప్రధాన రహదారి పక్కన 2017లో ఇక్కడ డంపింగ్ యార్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ వల్ల నానా ఇబ్బందులు పడతామంటూ స్థానికులు కోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి నిర్మాణం నిలిచిపోయిందని సర్పంచ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో డంపింగ్ యార్డ్‌కు తగినంత స్థలం లేనందున, ఉన్నతాధికారులతో సంప్రదించి, గ్రామంలోని

పేరుకుపోయిన చెత్తను పరిశీలిస్తున్న ప్రకాష్, ముసలయ్య లు.

పారిశ్రామికవేత్తలతో మాట్లాడి డంపింగ్ యార్డ్ నిర్మాణం కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మండల శానిటేషన్ కో ఆర్డినేటర్ కత్తుల ప్రకాష్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోనూ సంపద సృష్టి కేంద్రాలను పరిశీలిస్తున్నామని, త్వరలో డంపింగ్ యార్డు చెత్త నుంచి కంపోస్ట్ ఎరువు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకొని, చెత్త లేకుండా తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. శుక్రవారం కె.సావరం, తాడిపర్రు గ్రామాలను ఇఒపిఆర్‌డి పరివీలించారన్నారు.

ఆకట్టుకున్న ఖరీదైన జైళ్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

చంద్రమాంపల్లి స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన నాటిక పోటీల్లో మొదటి ప్రదర్శన ఖరీదైన జైళ్లు నాటిక అందర్నీ ఆకట్టుకుంది. మనుషులకు, జంతువులకు అన్ని అవయవాలూ ఉంటాయని, జంతువుల నుండి మనుషులను వేరు చేసేది మనసు మాత్రమే అని, మానవత్వం మనుషుల్లో లోపిస్తే జంతువులకు మనుషులకు తేడా ఉండదని ప్రబోధించింది. ఈ నాటిక చైతన్య కళాభారతి కరీంనగర్ వారు ప్రదర్శించిన ఈనాటిక మూల కథ రచయిత పి.వెంకటేశ్వరరావు కాగా నాటకీకరణ పరమాత్ముని శివరాం చేశారు. ఈ నాటికకు రమేష్ మంచాల

ఖరీదైన జైళ్లు నాటికలో ఒక సన్నివేశం

దర్శకత్వం వహించారు.మంచాల, రంగు వెంకటరమణ, శోభారాణి, నాగరాణి, గద్దె ఉదయకుమార్, తిప్పర్తి ప్రభు పాల్గొన్నారు.

ప్రయోగాలతో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేటలోని ఎసిటి సైన్స్ సెంటర్లో శుక్రవారం సామర్లకోట గౌతమి మోడల్ స్కూల్ విద్యార్థులకు పలు పాఠ్యాంశాలపై ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మొక్కలలో పోషణ, జంతువులలో

విద్యార్థులకు ప్రయోగాల ద్వారా అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

పోషణ, ఉష్ణం పాఠ్యాంశాలపై ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టీ విధానానికి స్వస్తి చెప్పి విద్యార్థులకు ఆటల ద్వారా ప్రయోగాల ద్వారా పాఠ్యాంశాలపై అవగాహన కల్పించడం వల్ల వారిలో శాస్త్రీయ అవగాహన పెరిగి ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు.

ఆత్మీయ కలయికకు ముద్రగడ గిరి శ్రీకారం

ప్రజాశక్తి -రౌతులపూడి, శంఖవరం

వైసిపి ప్రత్తిపాడునియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్రగడగిరి బాబు ఆయన తండ్రి, సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభంతో కలిసి నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించారు. ములగపూడి గ్రామం నుంచి పరిచయ కార్యక్రమాన్ని ప్రారంభించారు తొలుత వైసిపి నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రమైన రౌతులపూడి నుంచి ములగపూడి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ములగపూడిలో మాజీ సర్పంచ్ అంకంరెడ్డి సతీష్ కుమార్, మండల పరిషత్ కో అప్షన్ సభ్యుడు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ తదితరులు ముద్రగడ గిరిబాబు, పద్మనాభంకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ తమ తాత వీర రాఘవరావు, తన తండ్రి ముద్రగడ పద్మనాభంలను రౌతులపూడి మండల ప్రజలు ఎంతో అభిమానించారిన తెలిపారు. తమ కుటుంబ సభ్యులను ఆదరించినట్లే తనను ఆదరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నమ్మిన కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా ఎంతటి కష్టం వచ్చినా తమ కుటుంబం వెనుక ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, వైసిపి ముఖ్య నాయకులు వాసిరెడ్డి భాస్కర్ బాబు, వాసిరెడ్డి

యాత్రలో పాల్గొన్న ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరి

జామీలు, పులి మధు, సర్పంచ్ శరణం శ్రీను, అచర్తి సాంబమూర్తి, సోమరౌతు తిరుమల వెంకన్న దొర, గొల్లు వెంకటరమణ పాల్గొన్నారు.

శంఖవరం అన్నవరం దేవస్థానం మెట్ల మార్గం వద్ద కొబ్బరికాయ కొట్టి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరి ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడినుండి మండపం గ్రామం నుండి రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలో ప్రజలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

ఎసి యూనిట్ అందిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప, వెంకటరమణ

ప్రభుతాసుపత్రికి ఎసి యూనిట్ బహూకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు దాత బిజెపి నియోజవర్గం ఇన్‌ఛార్జి విత్తనాల వెంకటరమణ సమకూర్చిన ఎసి యూనిట్‌ను శుక్రవారం పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప వైద్యాధికారి డాక్టర్ అమలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి పలువురు దాతలు ముందుకువచ్చి సహకారం అందించడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది పట్ల స్థానిక ఎంఎల్ఎ, కూటమి నాయకులు చూపిస్తున్న ఆధారాభిమానాలకు వైద్యాధికారి అమల కృతజ్ఞతలు తెలిపారు. గోలి వెంకట అప్పారావు చౌదరి, ఆడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే జగదీష్ మోహన్, నిమ్మకాయల కిరణ్, కాపవరపు కుమార్, తాతపూడి కృష్ణబాబు పాల్గొన్నారు.

ప్రకటన

V th Addl. District Judge at Rajahmundry
E.P.No.754/2021, ARC No.430/2019

Between:
M/s Shriram City Union Finance Ltd., Rajahmundry-1, Rep by Regional Manager & GPA Holder Mr D.Rammohan, S/o Lakshmi Narayana, aged 51 years, Rajamahendravaram Zone, Rajamahendravaram, E.G.District. RJCJ
Claimant/..DHR

AND

1.Bokka Ravi Durga Suresh, S/o Surya Chandra Rao, Hindu, age 29 years, VS Lakshmi Engineering College, Assistant Professor, Matlapalem, Kakinada, D.No.5-4-74, Gokhele Center, Near Ramalayam, Amalapuram-533201, E.G.District
2.Bokka Srinivasa Rao, S/o Satya Narayana, Hindu, age 47 years, Employee, Police Department, Designation: Police Constable, Employee Code: 171824, Rajahmundry Urban Police, Posting: Seetanagaram Police Station, Res: D.No.1-116/2, Devangula Vari Street, Near Paper Mill, Rajamahendravaram, E.G.District
..Respondents/JDR's

పై నెంబరులో 2వ జడ్జిమెంట్ డెటార్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.30.01.2025 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల సదరు ఇ.పి.ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.శ్రీనివాసరావు,
అడ్వకేట్, రాజమండ్రి,
రాజమండ్రి
24-01-2025 సెల్: 9948520147, 7013850905

In the Court of the VII Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 542/2020

Between:
Central Bank of India, Sarpavaram Junction Branch, Opposite to Boat Club, Pithapuram Road, Kakinada
...Plaintiff
AND
Padala Babji and another
...Defendants

To:
D-2: Kanchustambham Venkata Satya Prasad, S/o. K.V.Reddy, Business, Prop: Saibhya Agro Storage, Dharmavaram, D.No. 69-317/5A, Nagavanam, Prathipadu Mandal.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 07-2-2025 సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.రమాకాంత్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9849215992

గ్రామపంచాయతి కార్యాలయము, చాగల్లు

టెండరు ప్రకటన

తేది.18-01-2025

తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై సేవలు నిర్వహించు నిమిత్తము సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని ది. 29-01-2025వ తేదీన ఉదయం 10.00 గం॥ల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు స్వీకరించి అదే రోజున మధ్యాహ్నం 3.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీలు వేసిన టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు వేయువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదు జతపరచవలెను. మిగిలిన వివరములు ఈ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణ (2025-2026 సం॥) ఏజన్సీ పద్ధతిపై (స్వీపర్లు-28, డ్రైన్ క్లీనర్లు-12, డ్రైవర్లు-5)	45	5000/- ఒకొక్కరికి
2	వీధి లైట్ల రిపేరు నిమిత్తం (2025-2026 సం॥)	2	1000/- ఒకొక్కరికి
3	PWS స్కీమ్ మోటార్ ఆపరేటర్ (2025-2026 సం॥)	11	1000/- ఒకొక్కరికి
4	PWS స్కీమ్ మోటార్ ఫిట్టర్ (2025-2026 సం॥)	1	1000/- ఒకొక్కరికి
5	హెల్పర్ - పైపు లైన్ రిపేర్లు	1	1000/- ఒకొక్కరికి
6	వీధి విద్యుత్ దీపముల విడి సామాగ్రి సరఫరా	1	5000/- ఒకొక్కరికి
7	ప్రజా ఆరోగ్య సామాగ్రి ముగ్గు, బ్లీచింగ్ సరఫరా	1	5000/- ఒకొక్కరికి
8	నీటి సరఫరా, నిర్వహణ సామాగ్రి సరఫరా	1	5000/- ఒకొక్కరికి

సం/- **పంచాయతి కార్యదర్శి**
చాగల్లు గ్రామపంచాయతి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 657/2024

Between:
Balireddy Bapi Raju ***...Plaintiff***
AND
Dulla Arjunudu, S/o. Appa Rao, aged 45 years, Business, Near High School, B.C. Colony, Near Anjaneya Swamy Temple, Gadarada Village, Korukonda Mandal, E.G.District.,
...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 10-02-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సలాది శ్రీనివాసరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
21-1-2025 సెల్:9849197731

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను శుక్రవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ జె.వెంకటరావు, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, జెడ్‌పి సిఇఒ లక్ష్మణ రావు, డిఆర్‌డిఎ ఇన్‌ఛార్జి పీడీ ఎ.శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. గణతంత్ర వేడుకలకు హాజరయ్యే ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా వాసులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జెసి రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. జెసి వెంట కాకినాడ రూరల్ తహసీల్దార్ కూమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐస్ కర్లింగ్ పోటీల్లో విజేతలకు సత్కారం

ప్రజాశక్తి కాకినాడ

ఈ నెల 17 నుంచి 21 వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ ఐస్ కర్లింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను కలెక్టర్ షాన్ మోహన్ సగిలి శుక్రవారం సత్కరించారు. కాకినాడకు చెందిన ఎస్.శేష రిషిత్ రెడ్డి, బి.నాగేంద్ర ఠాగూర్, కె.షణ్ముఖ, చైతన్య, హర్ష సబ్ జూనియర్ పోటీల్లో బంగారు పతకం సాధించారు. మిక్స్ టీములో బి.దేదీప్య రజిత పతకం సాధించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అధికారి బి.తేజశ్రీ, కోచ్ హరికృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మఠం సెంటర్ నుంచి 24వ వార్డు కొత్తూరు వీధిలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య శుక్రవారం పరిశీలించారు. పెద్దాపురం ఎంఎల్ఎ చినరాజప్ప చొరవతో మంజూరైన నిధులతో రహదారి నిర్మాణానికి ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, పనుల నాణ్యతను ఆమె పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో టిడిపి కౌన్సిలర్ బలుసు శ్రీనివాస్, పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MUNGANDA MOHANA RAO, S/o. Venkateswara Rao, D.No. 1-132/2, Kavitam, West Godavari District, PIN: 534 338, A.P., I have changed my name from **MUNGANDA MOHAN** (Old Name) to **MUNGANDA MOHANA RAO** (New Name). Hence forth Iam being called **MUNGANDA MOHANA RAO,** S/o. Munganda Venkateswara Rao, for all purpose.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-XI AT BALLARI
M.V.C. No.12 of 2024

Between:-
Pakkirappa and another **...Petitioners**
-And-
M.Muruli and others **...Respondents**
To,
Resdondent No.1
M.Muruli S/o Suryanarayana Aged about 43 years Driver of the Lorry No.KA-34/C-7347 R/o Mandapetta village, Rajamandri taluk East Godavari district Andhra Pradesh

NOTICE

As, the above named petitioners have filed the above claim petition against you No.1 and other respondents under section 166 of Motor Vehicle Act for seeking compensation for the death of petitioner No.l's father in the motor vehicle accident, which taken place on 11-07-2023 at about 3-30.p.m. beside bus stop, near Krushi Pattina Sahakara Sangha Katte, Byluvaddigere village, Hosapete taluk. You are hereby directed to appear before this Honourable court in person or by a pleader duly instructed on is -25-02-2025 at about 11 00 a.m., in the fore-noon before this Honourable Court to show cause against you, failing which the petition will be heard and determined as ex-parte.
Given under my hand and seal of the court on this 23rd day of January 2025.

(By order of the Court)
(H.Hulugappa Kodalu) Advocate for the Petitioners
Chief Ministerial Officer Prl.Senior Civil Judge CJM at Ballari.

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. 1272/2017, ఐ.ఎ. 920/2008
ఓ.యస్. 202/2003

Between:
1. శ్రీమతి సత్తి బుల్లి వీరన్న (డైడ్)
2. శ్రీ సత్తి శ్రీనివాసరెడ్డి
3. శ్రీమతి కొవ్వూరి భద్రమ్మ (డైడ్)

-పిటీషనర్లు/ వాదులు

మరియు

1. శ్రీ గుడిమెట్ల కామిరెడ్డి (డైడ్)
2. శ్రీ గుడిమెట్ల వెంకటరెడ్డి & ఇతరులు

-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

టు:
5వ రెస్పాండెంటు: కుమారి గుడిమెట్ల రేవతి, తండ్రి: కామిరెడ్డి, నివాసం: కృష్ణంపాలెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. పిటీషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 03-02-2025వ తేదీ ఉదయం 10.00 లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 03-02-2025

నీరుకొండ సూర్యనారాయణ
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:21-01-2025 సెల్: 94403 80773